క్లుప్తంగా...

నేడు హనుమాన్ దేవాలయ పునఃనిర్మాణ పూజ

మల్కాజిగిరి: ఓల్డ్ మల్కాజిగిరిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని హనుమాన్ దేవస్థానం పునఃనిర్మాణ పనులు 25వ తేదీ ఏకాదశి రోజున ప్రారంభించడం జరుగుతుందని ఆలయ ఈవో వెంకన్న, అభివృద్ధి కమిటీ కార్యదర్శులు మండల రాధాకృష్ణయాదవ్, చింతల మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఉదయం 8.40 గంటలకు స్వామివారి శక్తి కలశం ఏర్పాటు చేసి బాలాలయంలో మూలవిరాట్‌ను ప్రతిష్ఠించడం జరుగుతుందని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టెంపుల్ అల్వాల్‌లో సాయిబాబాకు పూజలు



అల్వాల్: టెంపుల్ అల్వాల్ రాంనగర్ కాలనీలోని సాయిబాబా సమాధి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి తండ్రి మర్రి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బబ్లూ, లక్ష్మి, కృష్ణ, ఖదీర్, మల్లేష్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



జవహర్‌నగర్: షర్మిల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు టి.షర్మిల, టి.కాలేషా ఆధ్వర్యంలో సోమవారం జవహర్‌నగర్‌లో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పాప జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌పీ పోటీ

ఉస్మానియా యూనివర్సిటీ: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు పోటీ చేయనున్నట్లు తెలంగాణ రిపబ్లికన్ పార్టీ (టీఆర్‌పీ) వ్యవస్థాపక అధ్యక్షులు నక్క యాదీశ్వర్ పేర్కొన్నారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు టీఆర్‌పీ కృషి చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేయాలని మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. ఉత్సాహవంతులైన తెలంగాణ ఉద్యమకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు, మహిళలు, యువత, కార్మికులు, ఇతర వర్గాల జనాబా ప్రాతిపదికన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.

డాక్టరేట్ ప్రదానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కాలేజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం విద్యార్థి ముడావత్ వాల్యాకు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పర్యవేక్షణలో ట్రైబల్ డెవలప్‌మెంట్ సబ్-ప్లాన్ స్కీమ్స్ ఇన్ తెలంగాణ స్టేట్ ఎ స్టడీ ఆఫ్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఇఫ్లూ వీసీ ప్రొ.సురేష్‌కుమార్ పరిశోధనకు సహకరించినట్లు తెలిపారు.

ఓటరు నమోదుకు ఆరు రోజులే

సనత్‌నగర్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఓటు వేసే హక్కు పొందేందుకు మరో ఆరు రోజులే అవకాశం ఉంది. అలాగే ఈ నెల 30 లోగా జాబితాలో తమ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోవాలని, లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. అదేవిధంగా గడువులోగా మార్పులు, చేర్పులు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు.

మూగజీవాలకు ఆహారం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఆర్ట్స్ కాలేజీ పొలిటికల్ సైన్స్ విభాగం హెడ్ ప్రొ.చంద్రు నాయక్ క్యాంపస్‌లో జీవిస్తున్న మూగజీవాలకు ప్రతి రోజు ఆహారాన్ని అందిస్తున్నారు. క్యాంపస్‌లో సంచరిస్తు న్న కుక్కలు, పావురాలు, వివిధ రకాల పక్షులకు 2 001 నుంచి ఆహారాన్ని అందచేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రూ.300 చొప్పున నెలకు రూ.9 వేలను మూగజీవాల ఆహారానికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

మంత్రిని కలిసిన హెచ్‌సీఏ ప్రతినిధులు

సనత్‌నగర్: ఇటీవల జరిగిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఎన్నికల్లో సెక్రటరీగా గెలిచిన దేవరాజ్, కౌన్సిల్ మెంబర్ సునీల్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలువగా వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసిన అమర్నాథ్, శేష్ నారాయణ, శివాలాల్‌యాదవ్ కూడా మంత్రిని కలిశారు.

ఘనంగా దసరా వేడుకలు



బోడుప్పల్ నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో చామకూర భద్రారెడ్డి, ప్రీతిరెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి తదితరులు



కుషాయిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీషరెడ్డి తదితరులు



ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో రావణ దహనంలో మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌తో చర్లపల్లి నాయకులు



మల్లాపూర్‌లో శమీ పూజలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



మచ్చబొల్లారంలో రావణ దహనం



గౌతంనగర్‌లో రావణ దహనంలో మురళీధర్‌రావు తదితరులు



నెహ్రూనగర్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, దేవేందర్‌రెడ్డి

శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్కాజిగిరి: బండి సంజయ్‌తో కలిసి అమ్మవారి సేవలో కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి: గురుబాలభక్త బృందం అమ్మవారి వద్ద మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్



ఉప్పల్ వెలుగుట్టలో..



నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

స్వేచ్ఛగా ఓటు వేసేలా..

మల్కాజిగిరి: అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని డీసీపీ డి.జానకి అన్నారు. మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సర్దార్ పటేల్ నగర్ నుంచి ఇందిరా నెహ్రూనగర్ వరకు ఫ్లాగ్ మార్చ్(కవాతు) నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలని సూచించారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, మల్కాజిగిరి ఎస్‌ఐలు మల్లయ్య, కృష్ణమల్, కొండలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిచాలి

ఉప్పల్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సంఘ విద్రోహ శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఇప్పటికే



మాట్లాడుతున్న డీసీపీ దారావత్ జానకి, ఇతర పోలీసు అధికారులు

రౌడీషీటర్ల బైండోవర్లు, వెపన్స్ స్వాధీనం వంటి అనేక కార్యక్రమాలను పోలీసులు విస్తృతం చేశారు. మల్కాజిగిరి డీసీపీ దారవత్ జానకి అధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కవాతు నిర్వహించారు. అనంతరం ఉప్పల్ విటీ కమాన్ వద్ద నిర్వహించిన సమావేశంలో డీసీపీ జానకి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలాంటి అనుమానం వచ్చినా ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు



మల్కాజిగిరిలో ఫ్లాగ్‌మార్చ్‌లో డీసీపీ డి.జానకి

ముగిసిన బ్రహ్మోత్సవాలు

చిలకలగూడ: శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 46వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిసాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో శ్రీవారి వాహనసేవలు, పూజలు, ఆధ్మాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను వేలాది మంది భక్తులు వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆగమశాస్త్ర పండితుడు మాద్వాభూల రమాకాన్తాచార్యుల నేతృత్వంలో మహాపూర్ణాహుతి, కలశాభిషేకం, చక్రతీర్థం, పుష్పయాగం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పండితులను శాలువాలతో సన్మానించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, పలు విభాగాల అధికారులు, సిబ్బందికి ఈఓ రాజేష్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ వేణుగోపాలరావు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన హునర్ మహోత్సవ్

రసూల్‌పురా: సికింద్రాబాద్ జింఖానా మైదానంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన హునర్ మహోత్సవ్‌కు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు దీపక్ శుక్లా తెలిపారు. మంగళవారం జరిగిన ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు హస్త, చేనేత కళాకారులు రూపొందించిన కళాఖండాలు, ఖాదీ ఉత్పత్తులు, ఉడెన్ ఫర్నిచర్, రాజస్థానీ ఆభరణాలు తదితర వాటిని కొనుగోలు చేశారన్నారు. వినియోగదారుల డిమాండ్ మేరకు త్వరలో మరోసారి ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు ఆర్.ఎహసన్, అస్గర్ అసితంట్, ఆర్.రాధగౌర్, ఎల్.మోహందిహసన్, బి.మన్సూర్ అబ్బాస్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ కార్మిక సంఘాల నేతలు, కార్మికులంతా సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు సంబు ప్రభాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తోందన్నారు. దీంతో అంతా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు రాజయ్య, సంబు ప్రభాకర్, వీఎల్ఎన్ చారీ, సిరాజొద్దీన్, సంతోష్‌కుమార్, నగేష్, ఫయిముద్దీన్, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో కార్మిక నేతలతో సమావేశమైన మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్‌లో..

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి డివిజన్ పరిధిలోని జేఎల్ఎస్ఎస్‌నగర్‌లో నేతలతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాయకులుపాల్గొన్నారు.



గౌతంనగర్ జేఎల్ఎస్ఎస్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

కాంగ్రెస్‌ను గెలిపించండి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్‌లోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబేడ్కర్‌నగర్‌లో మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల గురించి చర్చించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ముస్లింలతో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అన్ని విషయాలపై అప్రమత్తంగా ఉండాలి





జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్‌సెల్(ఎంసీఎంసీ)ను ఆయన పరిశీలించారు. ఎంసీఎంసీ సెల్ మీడియాలో వచ్చే పెయిడ్ ఆర్టికల్స్‌ను గుర్తించడం, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో లెక్కించడం, సోషల్ మీడియా, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి తదితర విషయాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే చానెళ్లలో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని ఆదేశించారు. వార్తా పత్రికలు, ఈ -పేపర్లు, డిజిటల్ పేపర్లు, టెలివిజన్ చానెళ్లు, స్థానికంగా కేబుల్ నెట్‌వర్క్, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో, వీడియో విజువల్స్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులు, సలహాలపై దృష్టిపెట్టాలి

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఆయన తనిఖీ చేశారు. కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్ ఫోన్: 18004252050కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. అలాగే సీ-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కారానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టరేట్‌లో అవసరమైన వసతులు

కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల్లో అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి కలెక్టరేట్‌లోని అన్ని శాఖలకు సంబంధించిన విభాగాలను ఆయన పరిశీలించారు. కలెక్టరేట్‌లోని వివిధ జిల్లా శాఖల కార్యాలయాల్లో అవసరమయ్యే సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్: మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో బొక్కొనిగూడకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రతాపసింగారంలోని ఆయన నివాసంలో వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. జైపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కిషన్‌ముదిరాజ్, నరసింహరెడ్డి, అభిషేక్ రెడ్డి, శివప్రదీప్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరగా మాజీ సర్పంచ్ వెంకటేశముదిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు జంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మణికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.